# ధనధాన్య లక్ష్మి అమ్మవారి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి సుభాష్.

**కె గంగవరం పెన్ పవర్ ఫిబ్రవరి 21:** కె గంగవరం మండలం కోటిపల్లి నుండి గంగవరం మెయిన్ రోడ్ లో కొత్తకోట వద్ద శ్రీ ధనధాన్యలక్ష్మి అమ్మవారు ఆలయం నిర్మించారు. శ్రీ ధనధాన్యలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఈ నెల 23న ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కోటిపల్లి గోదావరి రేవులో నుంచి శ్రీధనధాన్య లక్ష్మి అమ్మవారినీ 101 పానకం కావులు, 101 పసుపు బిందువులు, 101 పొట్టు చీరలపై రథోత్సవ కార్యక్రమం ఈ రథోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మరియు ఎంపీ గంటి హరీష్ మాధురి అమ్మవారి రథోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో అమ్మవారు రథోత్సవంలో పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# గ్రూప్ -2 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 21 :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఈ నెల 23న నిర్వహిస్తున్న గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులు ఆదేశించారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో ఏపీపీఎస్సీ గ్రూప్-2 మెయిన్స్, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఏపీపీఎస్సీ, రెవెన్యూ, ఇంటర్మీడియట్ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీపీఎస్సీ నిర్వహించే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష ఈనెల 23, ఆదివారం ఉదయం, మధ్యాహ్నం రెండుపూటలా పరీక్ష జరుగుతుందన్నారు. 9,379 అభ్యర్థుల నిమిత్తం కాకినాడ జిల్లాలో 12 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షకు జిల్లాలో పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాముఖ్యంగా పరీక్షా కేంద్రాలు ఉన్న ఆయా మండలాల పరిధిలో ఎటువంటి ఆందోళనలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 22వ తేది శనివారం సాయంత్రం నుంచి 23వ తేదీ ఆదివారం సాయంత్రం వరకు 144 సెక్షన్ ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద కఠినంగా బందోబస్తు నిర్వహించాలన్నారు. ఈ పరీక్ష నిమిత్తం నియమించిన 12 మంది లైజనింగ్, చీఫ్ సూపరింటెండెంట్ అధికారులు, అధికారులతో సమన్వయం చేసుకొని పరీక్షలు సజావుగా జరిగేలా కృషి చేయాలన్నారు. నిర్దేశించిన సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను ఎవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.




**56 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షలు:**

మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు 44, 531 మంది విద్యార్థుల నిమిత్తం జిల్లాలో 56 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరీక్ష పత్రాలు జిల్లాకు వచ్చిన దగ్గర నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించే వరకు అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు.

ఎక్కడా ప్రశ్నాపత్రాల లీక్ కాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ ఎన్. వెంకటరావు, ఇంటర్మీడియట్ పరీక్షల ప్రత్యేక అధికారి కె.అప్పలరాజు, డీఐఈవో జీజీకె.నూకరాజు ఇతర అధికారు, తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025

## తో చిలుకా ఎన్నికల నియమావళి పట్టదా..?

ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 20 : లింగపాలెం మండలంలో ఎన్నికల ఉల్లంఘనలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పలు గ్రామాల్లో ఉల్లంఘనలు కనిపిస్తున్నా అధికారులు ఏమాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. లింగపాలెం మండలం తోచిలుక గ్రామపంచాయతీ పరిధిలో పలుచోట్ల వైసీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. మాజీ సీఎం జగన్ చిత్రాలు ఉన్నవి కనిపిస్తున్నా తొలగించకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నతాధికారులు కల్పించుకొని ఎన్నికల నిబంధనలు సజావుగా అమలయ్యేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

epaperpenpower.in
21 Feb 2025 - Page 3



## పెన్ పవర్ వార్తకు స్పందన

**ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి21 :** 'తోచిలుకకు ఎన్నికల నియమావళి పట్టదా' వార్తకు మండల పరిషత్ అధికారులు స్పందించారు. గ్రామపంచాయతీలో శుక్రవారం ఈ అంశంపై వాడిగా, వేడిగా, చర్చ జరిగింది. సమావేశం అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ఉన్న ఫ్లెక్సీ లకు మూతలు వేసామని, ఫ్లెక్సీలకు వేసిన మూతలు ఓడిపోయాయని, తిరిగి వాటికి మూతలు వేయడం జరిగిందన్నారు గ్రామంలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి సిబ్బంది సహకారంతో మూతలు వేయడం జరిగిందన్నారు.

# అత్యంత పకడ్బందీగా టెన్త్ , ఇంటర్ పరీక్షలు



- పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు
- పరీక్ష కేంద్రానికి కిలోమీటర్ ఫరిధిలో నో ఇంటర్నెట్,నో జిరాక్స్, 144 సెక్షన్
- పరీక్షల నిర్వహణ,సమాచార సేకరణకు కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్

**గంగవరం /పాడేరు,పెన్ పవర్, ఫిబ్రవరి 21:**రానున్న పదవ తరగతి రెగ్యులర్, ప్రైవేటు,సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలు ఇంటర్మీడియట్ రెగ్యులర్, సార్వత్రిక (ఓపెన్ స్కూల్) పరీక్షలను అత్యంత పకడ్బందీగా,ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా సమర్ధవంతంగా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ స్పష్ట%శీ% చేసారు. శుక్రవారము కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని,144 సెక్షన్ అమలు చేస్తామని తెలిపారు. 20 సమస్యాత్మక పరీక్షా కేంద్రాలలో సిసి కెమెరా లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల ఫరిధిలో ఇంటర్నెట్ కేంద్రాలు ,జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లు,ఇతర సిబ్బంది ఎవ్వరూ కూడ ఎలక్ట్రానిక్ పరికరాలను, మొబైల్ ఫోన్లను తీసుకు వెళ్లరాదని,ముందుగానే పోలీస్ తనిఖీ చేసి,ఎలక్ట్రానిక్ పరికరాలైన బ్లూ టూత్,స్మార్ట్ వాచ్ ఫోన్,తదితర వస్తువులు డిపాజిట్ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఎట్టి పరిస్థితులలోను మాస్ కాపీయింగ్,పేపర్ లీకజిలకు, ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలని, సమయం మించిన అత్యవసర కారణాలతో 15 నిమిషాల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను,ప్రతి కేంద్రానికి ఒక జిల్లా స్థాయి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని వివరించారు. కలెక్టర్ తో పాటు జేసి,సబ్ కలెక్టర్లు,ప్రాజెక్ట్ అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో పర్యటించడం జరుగుతుందన్నారు.సిసి కెమెరాల ద్వారా జిల్లా ప్రధాన కేంద్రం నుండి కూడా పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ వెల్లడించారు.

# పారిశుధ్య పనుల తనిఖీ



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 21 :**ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ పనుల తనిఖీల్లో భాగంగా కాకినాడ నగరపాలక కమిషనర్ భావన శుక్రవారం తెల్లవారుజాము నుంచి పలు ప్రాంతాల్లో పర్యటించారు. దీనిలో భాగంగా భానుగుడి నుంచి కొండయ్యపాలెం వెళ్లే మిలటరీ రోడ్డు,తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనుల నిర్వహణ తనిఖీ చేశారు. రోడ్లు, డ్రెయిన్ల పరిశుభ్రత, చెత్త సేకరణ ఎలా జరుగుతోంది? వంటి విషయాలపై ఆరా తీశారు. పారిశుధ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# జొన్నాడ, ఆలమూరు ఆర్ అండ్ బి రోడ్డును ఆక్రమిస్తున్న బట్టీలు



**నిత్యం పొగ ధూపంతో ప్రయాణికులకు నరకయాతన.**

**నిబంధనలు తుంగలోకి తొక్కిన వైనం.**

**ఆక్రమణలలో పోరంబోకు, బోదెల భూములు.**

**పట్టించుకోని అధికార యంత్రాంగం.**

**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**జొన్నాడ నుంచి మండపేట వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారి చెంతన, రహదారికి ఇరువైపులా సుమారు రెండు కిలోమీటర్లు మేర 50 ఇటుక బట్టీలు వరకు రహదారికి ఆనుకొని పలువురు నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్నారు. దీంతో జొన్నాడ నుంచి మండల కేంద్రం ఆలమూరుకు వెళ్లడానికి ప్రయాణికులు ప్రతి రోజు నరకయాతన పడుతున్నారు. ఇటుక బట్టి నిర్వహణలో భాగంగా ఇటుకలు కాల్చేందుకు ఆవలకు నిప్పు పెట్టడంతో వచ్చే పొగ రహదారిని కమ్మేయడంతో ఆ పొగదూపాన్ని పీల్చుతూ వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ప్రయాణికులకు ఈ పొగ కళ్లకు వ్యాపించడంతో ఒక్కోసారి ప్రమాదాలకు ప్రత్యేక కారణ బూతమవుతుందనేది అందరికీ తెలిసిందే. అయితే అనునిత్యం రహదారిపై వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తుంటే అధికార యంత్రాంగం ఏం చేస్తుందని పలువురు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు.

**రోడ్డు మార్జిన్ ఆక్రమించిన పట్టని వైనం.**

ఇదిలా ఉండగా నిర్వాహకులు అంతటితో ఆగకుండా తమ స్వార్థం కోసం రోడ్డు తమదే అనుకుంటూ, రహదారి చెంతన బట్టీలకు వాడే బూడిద, ఫైర్ వుడ్, ఊక, తదితర వస్తువులతో రోడ్డు మార్జిన్ వరకు ఆక్రమించడాన్ని వాహనదారులు ఆక్షేపిస్తున్నారు. ఇంత సమస్యను ఎదుర్కొని రోడ్డుపై ప్రయాణికులు రాకపోకలు సాగించాలంటే వాహనదారుల ఇక్కట్లకు అదుపే లేకుండా పోతుందని పలువురు అంటున్నారు. అలాగే కాలిన బూడిద గాలికి ఎగిరి కళ్ళల్లో పడుతుందని, దీనివల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని పలువురు వాపోతున్నారు. రహదారి ప్రక్కన వేసిన ఇటుక వ్యర్థాలను బట్టి ఆవలకు నిప్పు పెట్టిన సమయంలో ఈ పొగ రహదారిని కమ్మి దారి కనిపించక పలువురు వాటిని గుద్దుకొని, ప్రమాదాలకు గురైన సంఘటనలు, క్షతగాత్రులుగా మారిన వైనాలు ఎన్నో ఉన్నాయి. అలాగే గాలి వీసే సమయంలో నిప్పు రవ్వలు ఎగసిపడి ప్రయాణికులపై పడిన సందర్భాలలో పలువురు దుస్తులు కాలి చిల్లులు పడిన సంఘటనలు కోకొల్లలు.

**ఇక్కడొక విషయాన్ని ముఖ్యంగా చర్చించాలి.**

సుమారు 9 ఏళ్ల క్రిందట ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రెవెన్యూ సబ్ డివిజన్ గా ఉండగా అప్పటి సబ్ కలెక్టర్ విజయ్ కుమార్ రాజు ఆలమూరు తాహసిల్దార్ కార్యాలయానికి పలు ఫైళ్ల తనిఖీల నిమిత్తం వస్తూ ఈ మార్గమధ్యలో ఉన్న ఈ ఇటుక బట్టీల పరిస్థితిని గమనించారు. దీంతో అప్పటి తాహసిల్దార్ రామ్మూర్తికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని నిబంధనలు అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై స్పందించిన ఆయన మండల సర్వేయర్ తో ప్రత్యేకంగా సర్వే చేయించి ఆక్రమణలు తొలగింపులు చేపట్టి, పంట బోదెలు ఏర్పాటు పనులు పూర్తి చేశారు.

**యంత్రాంగం విధులు మరిచారని విమర్శలు.**

భూమి గుండ్రంగా ఉంటుంది అన్న చందాన నిజం చేస్తూ తదనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ కొరవడి తిరిగి ఇటుక బట్టీలు ఆక్రమణల పర్వం కొనసాగిస్తూ అంచలంచెలుగా విస్తరిస్తూ ప్రస్తుతం యధాస్థానానికి చేరుకున్నాయి. రోడ్డు మార్గం కు సుమారు 200 మీటర్లు దూరంలో నిర్వహించుకోవాల్సిన బట్టీలు రోడ్డుకు చేరుకున్నాయి. ఇదే క్రమంలో అధికారులు అలసత్వం వహిస్తే రోడ్డుపైన వారు నిల్వాలు పెట్టే పరిస్థితి కొనసాగిన ఆశ్చర్య పోవలసిన పని లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని రహదారికి సుదూరంగా బట్టీలను నిర్వహించుకునేలా ఆజ్ఞలు జారీ చేయాలని పలువురు కోరుతున్నారు. లేనిపక్షంలో రాబోయే వేసవిలో ఎవరైనా అగ్నికి ఆహుతి అయ్యే ప్రమాదం ఏర్పడుతుందని రహదారిపై వెళ్లే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు . ఎటువంటి ప్రమాదాలకు దారి తీయకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు, వాహనదారులు, కోరుచున్నారు.



# అన్నార్తుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్.

- ఆకస్మికంగా తనిఖీ చేసిన అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్.ఫిబ్రవరి 21 :**అన్నార్తుల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు అందరికీ ఉపయోగకరంగా ఉంటున్నాయని మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండపేట ఏడిద రోడ్డు లోని అన్నా క్యాంటీన్ ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వండి వడ్డించిన భోజనాన్ని స్వయంగా ఎమ్మెల్యే ఆరగించారు. ఈ సందర్భంగా అక్కడ అన్న క్యాంటీన్ కు వచ్చిన వారిని నాణ్యత గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అన్నం చాలా బాగుంటుందని అక్కడ తిన్నవారు ఎమ్మెల్యేకు వివరించారు. ఆహార పదార్థాల లను తిని ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. అన్నా క్యాంటీన్ కు వచ్చేవారికి నాణ్యమైన భోజనం అందివ్వాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం అక్కడ షెడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగపడే అన్నా క్యాంటీన్ ల వల్ల సామాన్య మధ్యతరగతి ప్రజల కడుపు నిండుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దీనిని నిలిపి చేసిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు దీనిని పునర్ధరించినట్టు తెలిపారు. ప్రతిరోజు ఇక్కడ ఇచ్చే ఆహారాలు నాణ్యతతో ఉండాలని తాను తరచూ ఎక్కడకు పరిశీలనకు వస్తానని చెప్పారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు పాలచర్ల శిరీష్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 21:** సామర్లకోట నుండి గోకవరం వెళ్లే రోడ్డు నుండి కాపు కళ్యాణ మండపం, క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, ఇండోర్ స్టేడియం, మోడల్ డిగ్రీ కాలేజ్, శ్రామిక నగర్ కి కనెక్టివిటీ రోడ్డు రూ.80లక్షలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ పనులను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పంచాయితీ రాజ్ డిఈ ఉమా శంకర్, జేఈ నారాయణమూర్తితో కలిసి స్వయంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో రోడ్డు నిర్మిస్తుండడంపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంతృప్తి వ్యక్తం చేశారు. మిగతా రోడ్డు పనులను ఎక్కడ రాజీ లేకుండా తొందరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బస్వా చినబాబు, బొదిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు, మండపాక అప్పన్నదొర, కాంట్రాక్టర్ గంగాధర్, కోండ్రోతు శ్రీను, బొడ్డేటి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం



**వై రామవరం,పెన్ పవర్, ఫిబ్రవరి 21:** ఉరుములు,మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం శుక్రవారం మధ్యాహ్నం కురిసింది. శుక్రవారం ఉదయం నుండి ఆకాశం మేఘావృతం కావడం, మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎండ తీవ్రంగా ఉందన్నారు. అనంతరం ఎండ ఉన్న సమయంలోనే భారీగా ఉరుములు రావడం, వెంటనే ఆకాశం మేఘావృతం కావడం, ఆ తదుపరి ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులకు చాలా చోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ముందస్తు చర్యలలో భాగంగా విద్యుత్ సరఫరాను నిలిపియడం జరిగింది. అకాలంగా కురిసిన వర్షమే అయినా మామిడి,జీడి మామిడి తోటలకు ఎంతో మేలు చేకూరుతుందని రైతన్నలు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంట్లోకి దూసుకెళ్లిన ట్రాలీ తప్పిన ప్రాణాపాయం



- ధ్వంసమైన ఇల్లు
- ఇంట్లోని వారికి స్వల్ప గాయాలు

**సీతానగరం, పెన్ పవర్, ఫిబ్రవరి:21:**డ్రైవర్ నిద్రమత్తుతో నడపడంతో ప్రమాదవశాత్తు ఓ ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని వంగలపూడి గ్రామంలో జరిగింది.ఇంటి యజమాని చిట్రోతు వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో లేచి చూసేసరికి తాము నివాసముంటున్న ట్రాలీ దూసుకు రావడంతో ఇల్లు పూర్తిగా ధ్వంసమైందని , ఈ ఘటనలో తనకు తమ కుమార్తె పడిపర్తి దుర్గ, మనుమరాలు పావని లకు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు.భగవంతుని దయతో అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డామని ఆయన అన్నారు. రాజమహేంద్రవరం వైపునుండి పోలవరం ప్రాజెక్టు వైపు వెళుతున్న ట్రాలీ నడుపుతున్న డ్రైవర్ నిద్రమత్తు కారణంగా ఈ ప్రమాదం జరిగి వుండవచ్చని భావిస్తున్నారు.

సుమారు పది లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని గాయపడ్డవారు రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు.

ఎస్సై రామ్ కుమార్ ప్రమాదం జరిగిన ఇంటిని పరిశీలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## క్షయవ్యాధి నివారణపై అవగాహన



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 21:** క్షయ వ్యాధి నివారణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జగ్గంపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. క్షయవ్యాధి ఎలా వస్తుంది, దాని లక్షణాలు, రకాలపై విద్యార్థులకు వివరించారు. రోగికి అందించే మందులు, పోషకాహారం కోసం నెలకు రూ.వెయ్యి చొప్పున రోగి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందన్నారు. క్షయ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట టి.బి. యూనిట్ ట్రీట్ మెంటు సూపర్ వైజర్ స్వామినాధన్, రామారావు, ఎం ఎల్ హెచ్ పి లు మౌనిక, లక్ష్మి, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరం చేస్తున్న కూటమి నాయకులు..



**అడ్డతీగల, పెన్ పవర్ ,ఫిబ్రవరి21:** శుక్రవారం అడ్డతీగల మండలం రాయపల్లి పంచాయతీ లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జర్త. వెంకట రమణారెడ్డిఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల.రాజశేఖరం కి ఒకటో 1వ ప్రాధాన్యత ఓటు వెసి గెలిపించాలని, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వడి.రాంబాబు, తెలుగుదేశం సీనియర్ నాయకులు జుజ్జువరపు. శ్రీనివాస్ చౌదరి, వంక. సతీష్, బచ్చుల. రాధాకృష్ణ, మండల యూనిట్ ఇన్చార్జి, అట్ట.శ్రీను, యూనిట్ ఇంచార్జ్ కామన.కృష్ణమూర్తి, చదల. రామకృష్ణారెడ్డి, బూత్ ఇంచార్జ్ పలాల.రాజారెడ్డి, బొరగా.బాలుదొర, పల్లాల.ప్రభాకర్ రెడ్డి, జనసేన నాయకులు ముత్యాల.సురేష్, మరియు అడ్డతీగల మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించండి -జగ్గంపేట ఎమ్మెల్యే నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఫిబ్రవరి 21:** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ను గెలిపించాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే నెహ్రూ జగ్గంపేటలోని శ్రీ చైతన్య, భాష్యం పబ్లిక్ స్కూల్స్, శ్రీ ప్రజ్ఞ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, అక్షర జూనియర్ కాలేజ్, ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయులను, ప్రభుత్వ పెన్షనర్ సంఘం సభ్యులను నేరుగా కలిసి ఓట్లు అభ్యర్థించారు. రాజశేఖర్ కు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కందుల చిట్టిబాబు, పాండ్రంకి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బొదిరెడ్ల సుబ్బారావు, వేములకొండ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

టౌన్ సి ఐ సురేష్.



**మండపేట. పెన్ పవర్. ఫిబ్రవరి 21 :**ప్రస్తుతం అన్ లైన్ సైబర్ నేరాలు పెరిగి పోయాయని వీటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండపేట టౌన్ సిఐ దారం సురేష్ పేర్కొన్నారు. మండపేట పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు జాగ్రతగా వ్యవహరించాలని కోరారు.మహిళా,బాలిక సంరక్షణ పై అవగాహన కల్పించారు. గుడ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. మత్తు కు యువత బానిస అవుతుందని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు వివరించారు. విద్యార్థి దశలో మంచి అలవాట్లు చేసుకొని ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు. చదువు తో బాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులు, విద్య సంస్థ కు పేరు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీసీ స్కూల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతృభాషతోనే పురోభివృద్ధి



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**మాతృభాషను చక్కగా నేర్చుకుంటే ఇతర భాషలను నేర్చుకోవడం సులువవుతుందని చింతలూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు
వుడతా వెంకటేశ్వరరావు,వాసా దుర్గాప్రసాద్ లు వ్యాఖ్యానించారు. మాతృభాష పై పట్టు సాధించడం, మాతృభాషలో చదువుకోవడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని ఆధునిక పరిశోధనల ద్వారా తెలుస్తుందన్నారు.శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు తల్లిభాష యొక్క గొప్పదనాన్ని తెలుసుకునేలా పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తెలుగు భాష ఔన్నత్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఒత్తుల దండ,ఒత్తుల గౌను తదితరాలతో తెలుగు లిపి పరిణామక్రమాన్ని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాష యొక్క పరిణామక్రమాన్ని వివరిస్తూ ప్రదర్శించిన కార్యక్రమాలు అలరించాయి.

## చింతలూరు వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు దంపతులు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ద్వితీయ పాంచాహ్నిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు.అనంతరం గ్రామంలో వేంచేసి ఉన్న నూకాంబిక అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

## రోడ్లపై చెత్త పోస్తే జరిమానాలు.

కమిషనర్ హెచ్చరిక.



**మండపేట. పెన్ పవర్.ఫిబ్రవరి 21:**మండపేట లో ఇళ్ళు,షాప్ ల వద్ద చెత్త సేకరణ సిబ్బందికి చెత్త ఇవ్వాలని అలా కాకుండా రోడ్ లపై ఇష్టారాజ్యం గా చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు హెచ్చరించారు. మండపేట లో పలు వార్డుల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. శ్రీనగర్, తర్వణీపేట,సత్యశ్రీరోడ్డు మెయిన్ రోడ్డు లలో పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం పై అవగాహన కల్పించారు. డి.ఇ,ఇ. కె. శ్రీనివాస్,శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం సత్తిరాజు ,మెప్మా సి ఎం ఎం సుజాత వార్డు శానిటేషన్ సెక్రటరీ ఎం. సురేష్ లు పాల్గొన్నారు. మెయిన్ రోడ్డు వద్ద టీ స్టాల్ నిర్వాహకులు టీ కప్పుల చెత్తను రోడ్డుపై వేసినందుకు జరిమానా విధించారు.

## బర్డ్ ఫ్లూ పై దుష్ప్రచారాలు చెయ్యడం సరికాదు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పలు గ్రామాల్లో నాటు కోళ్లు వైరల్ వ్యాధులకు గురయ్యాయని ఒక టీవీ ఛానల్ లో వచ్చిన వార్త పూర్తిగా అబద్ధమని ఆలమూరు పశుసంవర్ధక సహాయ సంచాలకులు డా. ఎల్. అనిత తెలిపారు. జిల్లాలో నాటు కోళ్లు, బాయిలర్, ఫారం కోళ్లలో ఎక్కడా బర్డ్ ఫ్లూ సోకలేదని అన్నారు. బర్డ్ ఫ్లూ అనేది జూనోటిక్ వ్యాధి కాదని అంటే పక్షుల నుంచి మనుషులకు వ్యాపించడం ద్వారా మనుషులకు హాని చేసే వ్యాధి కాదని అన్నారు. గుడ్లు, కోడి మాంసంను 75 డిగ్రీలకు ఉడికించి తినడం వల్ల ఎటువంటి వైరస్ అయినా చనిపోతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో బర్డ్ ఫ్లూ పై తప్పుడు కథనాలు ప్రసారం చేయడం వల్ల కోళ్ల పెంపకం దారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక్క బర్డ్ ఫ్లూ కేసు కూడా నమోదు కాలేదని నొక్కి వక్కాణించారు. బర్డ్ ఫ్లూ పై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు ఎవ్వరు నమ్మవద్దని, పశుసంవర్ధక శాఖ ఎప్పటికప్పుడు నిజా నిజాలు వెల్లడిస్తూ ఉంటుందని వాటిపై అవగాహన పెంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పౌల్ట్రీ పరిశ్రమ అనపర్తి మండపేట చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాపించి ఉందని, బర్డ్ ఫ్లూ వ్యాధిపై దుష్ప్రచారాల వల్ల ఇప్పటికే పౌల్ట్రీ రైతులు తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. లేనిపోని ప్రచారాల వల్ల రైతులు మరింతగా నష్టపోయే అవకాశం ఉందని, ఇప్పటికైనా ఇటువంటి దుష్ప్రచారాలు పట్ల ప్రజలు, వినియోగదారులు అప్రమత్తం కావాలని సూచించారు.

## బాధితునికి ఎమ్మెల్యే సాయం

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఫిబ్రవరి 21** :ఫిబ్రవరి రెండవ తేదీన దర్భ గూడెం జాతీయ రహదారిపై ప్రమాదంలో గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు గాయాల పాలైన రాచన్నగూడెం గ్రామానికి చెందిన ప్రసాదరెడ్డి కి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఎమ్మెల్యే అటువైపు వెళుతుండగా ఆగి ఎస్సై కి సమాచారం ఇవ్వగా జీపులో హుటాహుటిన జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.. వైద్యులతో మాట్లాడి అప్పటిలో మెరుగైన వైద్యం చేయించారు. ఇంటి ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయం చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరల ఏ సమస్యలు వచ్చిన మీకు నేను ఉన్నాను అని కొండంత ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే బాలరాజుని కుటుంబ సభ్యులు ఆశీర్వదించారు.



## సొంత ఊరు అభివృద్ధికి ఆర్థిక సహాయం

ఎన్నారై రామకృష్ణ



**టీ నర్సాపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 21**: టీ నర్సాపురం హిందూ స్మశాన వాటికలో శుక్రవారంనూతనంగా బోరు మోటారు ప్రారంభించబడిందనిహిందూ స్మశాన వాటిక అధ్యక్షులు కటకం కొండ అన్నారు. బోరు మోటారుకు

2 లక్షల స్పాన్సర్ చేసినటువంటి ఎన్నారై మరీదు రామకృష్ణచే శుక్రవారంప్రారంభించబడిందని తెలిపారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక అధ్యక్షులు కటకం కొండ మాట్లాడుతూ బోరు మోటారు ట్యాంకు కరెంటుకు రెండు లక్షల పైగా స్పాన్సర్ చేసినటువంటి ఎన్నారై మరీదురామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.స్మశాన వాటిక ఆర్చి ప్రహరీ గోడ నిర్మాణానికి సురేష్ రాజు రమేష్ రాజు అన్నదమ్ములు సహకరించారని తెలిపారు. అదేవిధంగా మిగతా అభివృద్ధి పనుల్లో గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఎన్నారై మరీదు రామకృష్ణ మాట్లాడుతూ తన సొంత ఊరు అభివృద్ధికి తన వంతు భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మరీదువెంకట నాగేశ్వరరావు కన్నం శ్రీనివాసరావు, సురేష్ రాజు,చేబోలుశీను, పబ్బుజయరాజు,తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలించే వాహనాలలో ఆహారం

- ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు
- అన్ని హెూటళ్లలోనూ ఫ్రిజ్‌ల్లో వారాలు తరబడి మగ్గిపోయి కంపుకొడుతున్న మాంసాహారం
- ఎంతో ఫేమస్ అని చెప్పుకునే కాకినాడ సుబ్బయ్య హెూటళ్లలోనూ పాచిపోయి కంపు కొడుతున్న పదార్థాలు లభ్యం
- ట్రేడ్ లైసెన్స్‌లు, ఫుడ్ లైసెన్స్‌లు లేకుండా చేస్తున్న వ్యాపారస్తులకు నోటీసులు జారీ




**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కాకినాడ, ఫిబ్రవరి 21:** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పలు హెూటళ్లపై ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు చేసిన దాడులుచేశారు. ఆ దాడుల్లో వెలుగు చూసిన వాస్తవాల గురించి తెలిస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. అదీ ఇదీ అని కాదు దాడులు చేసిన దాదాపు అన్ని హెూటళ్లలోనూ ఫ్రిజ్‌ల్లో వారాలు తరబడి మగ్గిపోయి కంపుకొడుతున్న చికెన్, మటన్, ఇతర మాంసాహార పదార్థాలు లభ్యమయ్యాయి. హెూటళ్లలో తినడం ఎంత ప్రమాదకరమో తేటతెల్లం చేస్తున్నాయి.

కేవలం నాన్‌వెజ్ హెూటళ్లలోనే ఈ దారుణాలుంటాయని అనుకుంటే మీరు తప్పుచేసినట్టే. ఎంతో ఫేమస్ అని చెప్పుకునే కాకినాడ సుబ్బయ్య హెూటళ్లలోనూ పాచిపోయి కంపు కొడుతున్న పదార్థాలు లభ్యం అవ్వడం షాక్‌కి గురి చేస్తోంది. ఆ దృశ్యాలు తలచుకుంటేనే వికారం కలుగుతుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం పట్టణ ప్రాంతంలో ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు. అమలాపురం పట్టణంలో అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ శ్రీనివాస్, తూర్పుగోదావరి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రొక్కయ్య, కోనసీమ జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ చౌదరి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ప్రముఖ హెూటళ్లపై దాడులు చేసి ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో రోజుల తరబడి నిల్వచేసిన మాంసాహార పదార్థాలు పాచిపోయి కంపుకొడుతూ కనిపించాయి. ఫ్రిజ్‌లలో పాచికంపు కొడుతున్న మటన్, చికెన్, రొయ్యలు లభ్యమవ్వడంతో అధికారులు మున్సిపల్ చెత్త వాహనం రప్పించి డంపింగ్ యార్డుకు తరలించారు.

పలు హెూటళ్లలో అత్యంత దారుణంగా ఉన్న కిచెన్‌లను సీజ్ చేసి నోటీసులు ఇచ్చారు. ట్రేడ్ లైసెన్స్‌లు, ఫుడ్ లైసెన్స్‌లు లేకుండా చేస్తున్న వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేశారు.

శాఖాహార హెూటళ్లలోనూ...

కాకినాడ సుబ్బయ్య హెూటల్ అంటే చాలా ఫేమస్.. కాకినాడ వెళ్లారంటే తప్పనిసరిగా సుబ్బయ్య హెూటల్‌కే వెళ్లే పరిస్థితి ఉంటుంది.. అరటి ఆకులో పదుల సంఖ్యలో వడ్డించే ఐటెంలతో నోరూరిస్తారు. కొసరి కొసరి మరీ వడ్డిస్తారు.. అయితే అదే సుబ్బయ్య హెూటల్‌లో భోజనం చేస్తే రోగాలు కొనితెచ్చుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోందంటున్నారు అధికారులు. ఇటీవలే ఈ హెూటళ్లపై అధికారులు చేసిన దాడుల్లో నమ్మలేని నిజాలు వెలుగు చూశాయి. ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడుల్లో అక్కడ కాలం చెల్లిన ఆహార పదార్థాలు వినియోగిస్తుండగా విక్రయిస్తు పచ్చళ్లు, పొడులు అన్నీ కాలం చెల్లినవేనని తేలింది. అంతేకాదు అపరిశుభ్రతతో కూడిన కిచెన్‌లు, పాత్రలు ఇలా అన్నీ కంపుకొడుతూ అధికారులకు కంటపడ్డాయి. కాకినాడలోని సుబ్బయ్య మెయిన్ హెూటల్‌లోనే కాకుండా అక్కడే ఉన్న వారి సోదరుల రెండు హెూటళ్లలోనూ ఇదే పరిస్థితి అధికారులకు కనిపించింది. దీంతో మూడు హెూటళ్లపై కేసులు నమోదు చేశారు. ఓ కస్టమర్ వాట్సాప్ ద్వారా ఇచ్చిన ఫిర్యాదుతో దాడులుచేసిన అధికారులకు వాస్తవాలు కంటపడటంతో నెవ్వరపోయారు.

## సమస్యల వలయంలో టి సి హెచ్ ఆర్ పాలెం







### మురుగు, దుర్వాసనతో స్థానికుల ఆందోళన

**ఏలూరు పెన్ పవర్ ఫిబ్రవరి 21:** చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం తోచిలుక రాయుడుపాలెం పంచాయతీలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పేరిట గ్రామంలోకి ఎమ్మెల్యే వచ్చినప్పుడు తప్ప.. ఎలాంటి పనులు చేయలేదని గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో ఏ వీధికి చూసినా మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తోందని, రహదారులు అధ్వానంగా ఉన్నాయని, మండల స్థాయి పారిశుద్ధ్య విస్తరణ అధికారి చర్యలు తీసుకొనప్పటికీ జిల్లా ఉన్నతాధికారి ఆ అధికారికి అవార్డు బహుకరించడం పై గ్రామస్తుల నుండి విమర్శలు వ్యక్తమవుతున్నాయి మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల పనితీరును, పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షించాల్సిన అధికారి గ్రామాన్ని సందర్శించకపోవడంతో గ్రామాల్లో పారిశుధ్యం క్షీణించి అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుందని, అయినా అటువంటి అధికారికి అవార్డులతో సత్కరించడం శోచనీయమని స్థానికులు వాపోతున్నారు. గ్రామపంచాయతీకి పాలకవర్గం ఉన్నా, గ్రామ సచివాలయ వ్యవస్థలో తమది శివారు ప్రాంతం కావడంతో ఇక్కడి సమస్యలు చెప్పుకుందాం అంటే మండల కార్యాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని, ఎస్సీ కాలనీలో మురుగు రోడ్లపై ప్రవహిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటి దుర్వాసనతో దోమలు విజృంభించి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని, ఎప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై ప్రవహిస్తున్న మురుగును తొలగించాలని, మురుగు కాలువలు శుభ్రం చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పంచాయతీ కార్యదర్శి వివరణ : గ్రామంలో నెలకొన్న అపరిశుభ్ర విషయం పంచాయతీ కార్యదర్శులు దృష్టికి తీసుకువెళ్లగా పారిశుద్ధ్య కార్మికులను అప్రమత్తం చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా శిథిలావస్థకు చేరిన ట్యాంకులను తొలగించి కొత్త ట్యాంకులు నిర్మాణానికి రక్షిత నీటి సరఫరా విభాగానికి ప్రతిపాదనలు పంపమన్నారు.

## ఆలయాల అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం అందించిన కంబాల శ్రీనివాసరావు



**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 21**: కోరుకొండ మండలంలోని ఆలయాల అభివృద్ధికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని గురువారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కోరుకొండ మండలం గరగలంపాలెం గ్రామంలోని రామాలయం ఆలయానికి రంగులు వేయించడానికి ఏభై వేలు రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గతంలో ఇదే ఆలయానికి ఏభైవేలు రూపాయలు విరాళం ఇచ్చారు. అలాగే కోరుకొండ గ్రామం పోలేరమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి ఏభై వేలు రూపాయలు కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. గతంలో ఇదే ఆలయానికి ఏభై వేలు రూపాయలు విరాళం అందజేశారు. మొత్తం ఈ రెండు ఆలయాలకు గతంలోను, ప్రస్తుతం కలిపి రెండు లక్షలు రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, రాయపాటి గోవింద్, ఉంగరాల మణిరత్నం, సతీష్, పద్దారాజు, నరేష్, గణేష్, బాబురావు ఆయా ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## మాతృభాష అమృతంతో సమానం,



**జీలుగుమిల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 21**: మాతృభాష అమృతంతో సమానం అని భావవ్యక్తీకరణ, సత్సంబంధాలు మెరుగుపడేటకు మాతృభాషలో బోధన దో హదపడుతుందని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల పరిపాలన అధికారి తనికెళ్ల సత్య రవికుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు విద్యార్థులు చే తెలుగు ఆకృతి.ప్రదర్శన చేపట్టారు , విద్యార్థులచే శతక పద్యాలు, శ్రావ్యమైన తెలుగు పాటని ఆలపించి అలరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించగా, రవికుమార్ బుక్ష దీపిక విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించుటకు శతక పద్యాలు, ఏకాగ్రత, దారుణ శక్తిని. పెంచుటకు తెలుగు గేయాలు, సామెతలు అవధాన ప్రక్రియకు ఉపాధ్యాయుల కృషి చేయాలని అన్నారు మాతృభాషని నిలుపుకోవడం ద్వారానే మన సంస్కృతి సంప్రదాయాలుసజీవంగా నిలబడతాయని తెలుగు ఉపాధ్యాయురాలు వేదుల కామేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు తల్లి చిత్రపటాన్ని విద్యార్థి కొవ్వాసి భాను ప్రకాష్ బ్లాక్ బోర్డుపై వేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. వేదుల జనార్ధన రావు వి కామేశ్వరి, కే గౌరి శ్రీ, పి అమల, సాయి స్నేహిత, వి మనోహర్ రెడ్డి, పందు భవాని, కృష్ణవేణి, సాయి జగదాంబికా, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిసా చట్టంపై అవగాహన ఉండాలి






**గంగవరం ,పెన్ పవర్, ఫిబ్రవరి 21:**గిరిజన ప్రాంతం అభివృద్ధికి దోహదం చేసే పిసా చట్టం ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎంపీడీవో లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీసా చట్టంపై స్వయం సహాయక సంఘం లీడర్లు సచివాలయం సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పీసా చట్టంపై అవగాహన కల్పించారు. పీసా చట్టం సక్రమంగా అమలు జరగాలంటే చట్టం గురించి ప్రజలకు, అమలు చేసే అధికారులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా ఎంపీడీవో లక్ష్మణరావు వ్యవహరించగా పలువురు కార్యదర్శులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్ ,వెలుగు ఎపిఎం షణ్ముఖేశ్వరరావు, పలువురు కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది ,గ్రామ సమైక్య లీడర్లు పాల్గొన్నారు.

# రంపచోడవరంలో గణపతి విగ్రహా ప్రతిష్ట





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,ఫిబ్రవరి 21:**రంపచోడవరం సంత మార్కెట్ దేవిగుడి సెంటర్లో కొలువైన శ్రీ కనకదుర్గామాత,శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం గణపతి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు యజ్ఞ సూర్య సాయికిరణ్, మంతా సత్యనారాయణ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట జరిగింది. గణపతి విగ్రహం ప్రతిష్టను శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు రంపచోడవరం ధర్మ ప్రచార భక్త మండలి సమన్వయకర్త నల్లమిల్లి వెంకట రామారెడ్డి తెలిపారు.

# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయానికి సహకరించాలి

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 21 :**పట్టభద్రులు అభివృద్ధిని చూసి ఓటు వేసి,కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరబత్తుల రాజశేఖరం విజయానికి సహకరించాలని టీడీపీ సీనియర్ నాయకులు ఆనంద్ న్యూటన్, హరీష్,చలపతి,జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సభ్యులు మేక లక్ష్మణమూర్తి లు విజ్ఞప్తి చేసారు..శుక్రవారం కాకినాడ శాంతినగర్ లో గల రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి రాక మునుపు జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థులను ఘనవిజయం సాధించే విధంగా పట్టభద్రులు కృషి చేశారని, అదే స్ఫూర్తితో ఈ నెల 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి బలపరిచిన కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పట్టభద్రుల తరపున సమస్యల పరిష్కారానికి పేరాబత్తుల రాజశేఖర్ ను శాసన మండలికి పంపాలని సమర్థతను,అభివృద్ధికి పట్టం కట్టాలని అది చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని తెలిపారు.అలాగే స్థానికుడు,సమర్థుడైన నాయకుడు సాన సతీష్ పెద్దలసభలో ఉండడం జిల్లా ప్రజల అదృష్టమని ఇప్పటికే జిల్లా అభివృద్ధికి రాజ్యసభలో పలు సూచనలు చేస్తూ తన వాణి ని వినిపించడం జరిగిందని త్వరలోనే ఆయన ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు గ్రీవెన్స్ సెల్ ను ప్రారంభిస్తున్నట్లు వారు తెలిపారు.



## నిర్దేశించిన ప్రకారం సర్వే బృందాలు రీ సర్వే చేపట్టాలి



**గోకవరం పెన్ పవర్ ఫిబ్రవరి 21 :** సర్వే బృందాలకు రోజువారీగా నిర్దేశించిన ప్రకారం రీ సర్వే ప్రక్రియ చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు.శుక్రవారం మండలంలోని మల్లవరం గ్రామంలో రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ పనుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, సగటున సర్వే బృందాలు రోజుకి 15 ఎకరాల్లో సర్వే నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 139 బృందాలను నియమించామన్నారు. అయితే ఆమేరకు పురోగతి లేదని తెలిపారు . దేవరపల్లి మండలంలో 59.84 ఎకరాల్లో , గోకవరం మండలంలో 44.9 ఎకరాల్లో నిన్నటి రోజున పూర్తి చెయ్యగా, పురోగతిలో కొవ్వూరు 15.75 ఎకరాలు , గోపాలపురం 22.52 ఎకరాలు తో దిగువున ఉన్నాయన్నారు.

జేసి వెంట జిల్లా సర్వే అధికారి బి లక్ష్మి నారాయణ, మండల రెవిన్యూ, సర్వే అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు భూ యజమానులు ఉన్నారు.

## స్నాన ఘట్టాలను శుభ్రం చేయిస్తున్న సర్పంచ్.



**కె గంగవరం పెన్ పవర్ ఫిబ్రవరి 21:** కే గంగవరం మండలం కోటిపల్లి శ్రీ చాయ సోమేశ్వర స్వామి ఆలయం వద్ద ఈనెల 26వ తేదీ బుధవారం జరగబోవు మహాశివరాత్రి ఉత్సవానికి తరలివచ్చే భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా స్నానాలు చేయడానికి స్నాన ఘట్టాలను కోటిపల్లి సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు స్నాన ఘట్టాల్లోని మట్టిని తీయించి శుభ్రం చేయిస్తున్నారు. గ్రామంలోని డ్రైనేజీలు,రోడ్లను శుభ్రం చేసి భక్తులకు ఇబ్బందులు కలక్కుండా చేస్తున్నారు.

## ఘనంగా కోటలో సప్తాహ మహోత్సవాలు ప్రారంభం.






**కె గంగవరం పెన్ పవర్ ఫిబ్రవరి 21:** కె గంగవరం మండలం పాతకోట గ్రామంలో శ్రీ లోపముద్రా సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ బుధవారం వరకు శ్రీ ఆఖండ రామనామ సప్తాహ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.27వ తేదీ గురువారం 11 గంటల నుండి తాడి సత్తిరాజు ఆధ్వర్యంలో భార్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.శ్రీ అఖండ రామ నామ సప్తాహ మహోత్సవాలు మొదటి రోజు వడ్లమూరి సుబ్బారావు సతీమణి సునీత దంపతులు పీటలమీద కూర్చుని. స్వామివారి పవళింపు సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి వారి మండపం ఉయ్యాల పూలతో అలంకరించారు. వచ్చిన భక్తులకు స్త్రీలకు గిఫ్ట్, పురుషులకు తువాలు పంపిణీ చేశారు. శ్రీ అఖండ రామ నామ సప్తాహ మహోత్సవ కార్యక్రమంలో పప్పుల శీనుబాబు (రేవు శ్రీను) పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు. 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి సందర్భంగా అగస్తేశ్వర స్వామి ఆలయం వద్ద దంగుడుబియ్యం చక్రం ఆధ్వర్యంలో విశేష సహస్ర జ్యోతిర్లింగాచిన కార్యక్రమం జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.27వ గురువారం సప్తహ మహోత్సవాలు అనంతరం గాలి వెంకటేశ్వర్లు మకరజ్యోతి దంపతులచే శాంతి కళ్యాణం, పూర్ణాహుతి కార్యక్రమం జరుపుకుంటున్నన్ని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకులు అభినందన సభ.

**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, ఫిబ్రవరి 21 :**శ్రీ కాళహస్తి పట్టణంలో విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు అధ్వర్యంలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు జయప్రదంగా నిర్వహించిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నాయకులూ నగిరి వీధిలోని ఉన్న కైకాల వారి కల్యాణ మండపంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి నాయకులు సుబ్రహ్మణ్యం వేడుకులని ఉద్దేశించి ప్రసంగించారు ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చెప్పట్టాలని సూచించారు. అనంతరం ప్రఖండ సంయోజక్ శశాంక్ కుమార్ మాట్లాడుతూ ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవ్వాలి అంటే అది కార్యకర్తలే బలం వల్లే అవుతి ప్రతి ఒక్కరు శివాజీ మహారాజ్ స్ఫూర్తిని పుణికిపుచ్చుకోని ఐక్యమత్యంతో అందరం కలిసి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి జాతీయవాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్ళాలి అని సూచించారు. విజయోత్సవంలో భాగం అయినా ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియచేసారు. సభ లో విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి సంయోజక్ శశాంక్ కుమార్ ,బజరంగ్దళ్ -శ్రీకాళహస్తి సంయోజక్ శాండిల్యా, నాయకులు సతీష్,హరి,జయచంద్ర రెడ్డి,సుబ్బు,లోకేష్ తడితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025





**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 21 :**కాకినాడ పట్టణం జిల్లా క్రీడామైదానంలో జరుగుతున్న ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్-2025 శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రాష్ట్రాల మహిళలు, పురుషుల జట్లు మొత్తం 08 మ్యాచులు జరిగాయి.

రాజస్థాన్ - ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ మహిళ జట్టు మధ్య జరిగిన మ్యాచులో ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ 15-0 తేడాతో రాజస్థాన్ జట్టు పైన విజయం సాధించింది.సెంట్రల్ సెక్రటేరియట్ - కేరళ సెక్రటేరియట్ మహిళ జట్ల మధ్య జరిగిన మ్యాచులో సెంట్రల్ సెక్రటేరియట్ 5-0 తేడాతో కేరళ జట్టుపై విజయం సాధించింది.

చతీస్గడ్ - మధ్యప్రదేశ్ సెక్రటేరియట్ మహిళల జట్టుల మధ్య జరిగిన మ్యాచులో చతీస్గడ్ సెక్రటేరియట్ 22-0 తేడాతో మధ్యప్రదేశ్ సెక్రటేరియట్ పై విజయం సాధించింది.మధ్యప్రదేశ్ మహారాష్ట్ర సెక్రటేరియట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో మహారాష్ట్ర సెక్రటేరియట్ జట్టు 6-2 తేడాతో మధ్యప్రదేశ్ పై విజయం సాధించింది. ఆర్ఎస్బీ కాన్పూర్ -ఆర్ఎస్బీ జైపూర్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ కాన్పూర్ 4-2 తేడాతో ఆర్ఎస్బీ జైపూర్ జట్టుపై విజయం సాధించింది.చతీస్గడ్ - ఉత్తరప్రదేశ్ సెక్రటేరియట్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో చతీస్గడ్ సెక్రటేరియట్ 5-0 తేడాతో ఉత్తరప్రదేశ్ పై విజయం సాధించింది. ఆర్ఎస్బీ కొచ్చి - ఆర్ఎస్బీ ఉత్తరాఖండ్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ కొచ్చి 5-0 చెడతో ఉత్తరాఖండ్ పై విజయం సాధించింది.ఆర్ఎస్బీ హైదరాబాద్ ఆర్ఎస్బీ భువనేశ్వర్ జట్ల మధ్య జరిగిన మ్యాచులో ఆర్ఎస్బీ హైదరాబాద్ 5-0 తేడాతో ఆర్ఎస్బీ భువనేశ్వర్ జట్టుపైన విజయం సాధించింది.

## బీసీలను విస్మరించిన పార్టీలకు పుట్టగతులుండవు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 21:** బీసీ కులగణన చేపట్టాలని తద్వారా బీసీలకు అన్ని రంగాల్లో మరెన్నో అవకాశాలు లభిస్తాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు పేర్కొన్నారు. బీసీ కులగణన నిర్వహించాలని ప్రధాని మోదీతో పాటు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి పార్టీలకు ఎన్నికల సమయంలో వినతి పత్రాలను అందించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. బీసీ కులగణన చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇవ్వడంతో దానికి మద్దతు ప్రకటించామని శంకర్రావు తెలిపారు. అందువల్ల కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలోగా బీసీ కులగణనని చేపట్టి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం కాకినాడలోని ఓ ఫంక్షన్ హాల్లో కాకినాడ జిల్లా నూతన కార్యవర్గం, బీసీ నాయకుల సంఘ సమావేశానికి శంకర్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ముందుగా నూతనంగా నియమితులైన కార్యవర్గంతో పాటు కాకినాడ జిల్లా సంఘం అధ్యక్షుడు గుత్తుల రమణకు నియామక పత్రాలను శంకర్రావు అందించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికార పక్షాన ఉంటే ఒకలా మారి బీసీలకు నష్టం



చేకూర్చారన్నారు. తక్షణమే బీసీలకు కులగణన చేపట్టి బీసీ క్రిమిలేయర్ని ఎత్తి వేయాలని, బీసీలకు రక్షణ చట్టం అమలు చేయాలని, బీసీ కులగనను తక్షణమే అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులగనన్న చేపటంలో కొన్ని తప్పుడు విధానాన్ని అనుసరించారని వాటిని సవరించాలని శంకరరావు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు విశ్వనాథపల్లి శ్రీనివాసరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నే నాగేశ్వరరావు, కాకినాడ నగర అధ్యక్షుడు బడే వెంకటకృష్ణ, బీసీ నాయకులు దారపు శిరీష, పంపన రామకృష్ణ, బొంతు శ్రీనివాస్, బత్తుల భవాని, పంతాడి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక రచనలపై విద్యార్థులు దృష్టి సారించాలి

### ప్రముఖ సినీ రచయిత, శ్రీకాంత్ నాయుడు విస్సా

**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 21 :**స్థానిక ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో " సృజనాత్మక రచనా సాహిత్యం" పై అవగాహన కార్యక్రమం

నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో విద్యార్థులకు తెలుగు సృజనాత్మక రచనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ మాతృభాష జాతి ఉనికికి నిదర్శనమని అన్నారు. మాతృభాష లోనే మనసులోని భావాలను అర్థవంతంగా చెప్పగలమని అన్నారు. సృజనాత్మక రచనల వలన మానసిక ఆనందం కలుగుతుందని అన్నారు. ఆదిత్య పూర్వ విద్యార్థి శ్రీకాంత్ విస్సా విశ్వ విఖ్యాతి గాంచిన సినీ మాటలను రాయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు సమయాన్ని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నప్పుడే విజేతలుగా మారుతారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదిత్య విద్యాసంస్థల పూర్వ విద్యార్థి, ప్రముఖ సినీ రచయిత శ్రీకాంత్ నాయుడు మాట్లాడుతూ 'సృజనాత్మక రచనలపై విద్యార్థులు దృష్టి సారించాలి' అని అన్నారు. సాధించాలనే తపన, అందుకు చేసే కృషి విజయ తీరాలకు చేరుస్తుందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. సృజనాత్మక రచనలు చేయడానికి కావలసిన మెలకువలను తెలిపారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు రాసే సృజనాత్మక రచనలను ఆదిత్య కిరణం సంచికలో ప్రచురించి ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, జానపద గేయాలు, చిత్రలేఖన పోటీల విజేతులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందించారు. అనంతరం ముఖ్యఅతిథి శ్రీకాంత్ నాయుడును ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆధునిక రచయిత ర్యాలీ ప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,క్యాంపస్ ఇన్ఛార్జి మూర్తి,తెలుగు శాఖాధిపతి టి తేజేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.



## ముద్రగడను కలిసిన హర్షకుమార్ తనయుడు జి.వి. సుందర్





**కిర్లంపూడి,పెన్ పవర్, ఫిబ్రవరి 21**:మాజీమంత్రి,సీనియర్ వైసీపీ నాయకులు ముద్రగడ పద్మనాభం ను,మాజీ ఎంపీ జి. వి.హర్ష కుమార్ తనయుడు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి జి.వి. సుందర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్బంగా తాను ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నానని తెలియజేయడమే కాకుండా తనకు తమ మద్దతు కావాలని జి.వి.సుందర్ ముద్రగడను కోరారు.ఆయన వెంట జి.వి.సుందర్ అనుచరులు పలువురు ఉన్నారు.

## డైరీ ఆవిష్కరణ



**కాకినాడ.పెన్ పవర్ ఫిబ్రవరి 21 :**ఏపీ సివిల్ సర్వీసెస్ (ఎగ్జిక్యూటివ్ బెంచ్) అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 డైరీని శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డీఆర్వో జె. వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, డీఆర్డీఏ ఇన్ఛార్జ్ పీడీ ఎ.శ్రీనివాసరావులతో కలిసి ఆవిష్కరించారు.

# బ్యాంకు ఉద్యోగుల ధర్నా

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**బ్యాంకు ఉద్యోగుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో అన్ని బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం నిరసన తెలిపారు. బ్యాంకింగ్ రంగంలో ఉన్న లక్షలాది ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. బ్యాంకుల్లో పని భారంతో ఇబ్బంది పడుతున్న సిబ్బందికి, అలాగే దేశంలో ఉన్న నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరారు. సిబ్బంది తక్కువగా ఉండటం వలన , పని భారం వలన కస్టమర్లకు సేవలు అందించడంలో విఫలమవుతున్నామనేది గ్రహించాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న 9 లక్షల మంది బ్యాంకు పెన్షనర్ల పెన్షన్ రివిజన్ ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగులుగా అనేక సంవత్సరాలు పనిచేసే రిటైర్ అయిన తర్వాత వారికి వచ్చే పెన్షన్ చాలా తక్కువ ఉండటం దురదృష్టకరమని అన్నారు . పెన్షన్ డివిజన్ వెంటనే చేపట్టాలని వక్తలు డిమాండ్ చేశారు. 12వ వేతనం ఒప్పందంలో ఉన్న ఐదు రోజుల బ్యాంకు ఉద్యోగుల పని దినాలని వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ కన్వీనర్ ఎస్ఎస్ ప్రసాద్ , అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం జాతీయ సమితి సభ్యులు పీవీ సూర్యనారాయణ, స్టేట్ బ్యాంక్ అధికారుల సమాఖ్య నాయకులు జోనల్ కార్యదర్శి డి జోహార్ లాల్, స్టేట్ బ్యాంక్ రీసన్




ఆఫీస్ సెక్రటరీ దశిక శ్రీనివాస్, ఎన్ సి బి ఇ నాయకులు ఎం కిరణ్, పవన్ కుమార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ కార్యదర్శి బి సీతాలం నారాయణమూర్తిఏడుకొండలు , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాయకులు శ్రీమతి దివ్య రజిని, లింగంపల్లి గాంధీ పాలూరి సత్యనారాయణ దుర్గాప్రసాద్ , ఇండియన్ బ్యాంక్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్రీమతి చైతన్య, కేవీబి యూనియన్ నాయకులు శ్రీనివాస్, కేన్ రోడ్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పి కార్తీక్ తదితరులు నాయకత్వం వహించారు.

## భక్త జనంతో పోటెత్తిన చింతలూరు

- కల్ప వృక్ష వాహనంపై ఊరేగిన శ్రీవారు



**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**చింతలూరు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారు భక్తకల్పద్రుమునిగా కల్పవృక్ష, ముత్యాలపందిరి వాహనంపై రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామిగా భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్త జనం అధికంగా తరలి వచ్చి ఈ వాహన సేవలో పాల్గొన్నారు. భక్తుల గోవింద నామస్మరణతో చింతలూరు, కొత్తూరు సెంటర్ ప్రాంతాలు హోరెత్తాయి. అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో వీధులన్నీ భక్తజన సందోహంతో కిటకిటలాడాయి. కొత్తూరు సెంటర్ వద్ద కొంత సమయం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కోలాట బృందాలు, భజన బృందాలు, మేళ తాళాల మధ్య జరిగిన వాహనోత్సవం కన్నుల పండుగగా సాగింది.

## వివోఏ ల లోకో శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఏపిడి



**వై రామవరం, పెన్ పవర్,ఫిబ్రవరి 21**: మండల కేంద్రంలో జరిగే వివోఎ ల లోకో శిక్షణ కార్యక్రమాన్ని రంపచోడవరం వెలుగు ఏపీడి దేగలయ్య శుక్రవారం పరిశీలించారని వై. రామవరం ఏపిఎం భాస్కరరావు తెలిపారు.

వెలుగు సిబ్బందిని వివోఏలను అన్ని రకాల ప్రాజెక్టు కార్యక్రమాల పైన రివ్యూ చేసి అన్ని పనులు సకలములో పూర్తి చేయాలని సూచించారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపుకు రానుందని ఈ రెండు నెలల వెలుగు ద్వారా వై రామవరం మండలం కి ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఏపిడి సూచించారు. ముఖ్యంగా రికవరీలు అన్ని సక్రమంగా జరగాలని సిబ్బందిని ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి డిపిఎం పరమేష్, అపర్ణ, మండల సమైక్య అధ్యక్షురాలు రామలక్ష్మి, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# అంతర్ జిల్లా దొంగనోట్ల ముఠా అరెస్ట్







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**దొంగ నోట్లు మారుస్తున్న ముఠాను తాడేపల్లిగూడెం పట్టణ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి నుంచి 352 ఐదు వందల నోట్లను పోలి ఉన్న నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ. 1.76 లక్షలు ఉంటుంది. ఈ మేరకు తాడేపల్లిగూడెం డిఎస్పి డి విశ్వనాథ్ పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ దొంగ నోట్లు ముఠాలో 9 మందిని అరెస్టు చేశామని డిఎస్పి తెలిపారు. ఈ ముఠాలో తూర్పు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన నిందితులు ఇందులో ఉన్నారని వివరించారు. ఇందులో ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నాచుకుంటకు చెందిన కృపాక సాంబశివ అలియాస్ సాంబ అలియాస్ శివ, ఉంగుటూరు గ్రామానికి చెందిన వెలగదుర్తి జ్యోతి సాయి ఇతను ప్రస్తుతం అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన ఆత్రేయపురంలో ఉంటున్నాడు. ఆత్రేయపురం మండలం ఉచిలి గ్రామానికి చెందిన చింత వరప్రసాద్, పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం రాయలం గ్రామానికి చెందిన ఏలూరు వెంకట సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం గోపవరం గ్రామానికి చెందిన పోలపల్లి చినబాబు, దెందులూరు మండలం కొత్తగూడెం పంచాయతీకి చెందిన ఖాళీ సుబ్బరాజు, కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామానికి చెందిన బొడ్డు శ్రీధర్, ఏలూరు జిల్లా హనుమాన్ జంక్షన్ ఏపూరి గ్రామానికి చెందిన నల్ల ప్రసాద్, రాయవరం మండలం గుంటూరు గ్రామానికి చెందిన వాసంశెట్టి రఘురాం లను అరెస్టు చేశామని డిఎస్పి తెలిపారు. వారి వద్ద నుండి 1,76 వేల రూపాయలు విలువైన నకిలీ 500 నోట్లు 352, కంప్యూటర్ డెస్కాప్, సి పి యు కలర్ ప్రింటర్ బ్లాక్ అండ్ వైట్ ప్రింటర్ గ్లాసెస్ ఐరన్ బార్స్ కట్టర్ లను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి వివరించారు. విలేకరుల సమావేశంలో సీఐ సుబ్రహ్మణ్యం ఎస్సైలు నాగరాజు బాదం శీను సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి భాషను రక్షించుకుందాం తెలుగు కీర్తిని చాటిచెబుదాం





**ఆలమూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 21:**మాతృభాషతోనే తెలుగుజాతి మనుగడ సాధ్యమని బాలమందిరం వ్యవస్థాపకులు కృష్ణశ్రీ, ప్రముఖ కవి, తెలుగు ఉపాధ్యాయులు గౌరీ మల్లిక్, ప్రముఖ ప్రచురణ కర్త తురగా కృష్ణకుమార్ లు వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాలమందిరం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ వెత్సా లక్ష్మణరావు అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. కృష్ణశ్రీ మాట్లాడుతూ బెంగాలీ విద్యార్థుల పోరాటం వల్ల, వారి త్యాగాల వల్ల అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఏర్పడిందని వివరించారు. ప్రముఖ ప్రచురణకర్త తురగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే తల్లి భాషపై పట్టు పెంచుకోవడం, మాట్లాడటం ద్వారా మన జాతి పరిరక్షణ సాధ్యమవుతుందన్నారు. తెలుగు ఉపాధ్యాయులు, ప్రముఖ కవి కామవరపు మల్లికార్జునరావు (గౌరీమల్లిక్) మాట్లాడుతూ శ్రద్ధగా వినడం, మననం, అధ్యయనం ద్వారా ఏ భాష అయినా సులువుగా నేర్చుకోవచ్చని అన్నారు.అనంతరం విద్యార్థినులు రూపొందించిన రామాయణం చిత్రాలు, తెలుగు భాషపై అభిమానంతో రూపొందించిన చిత్రాలు ప్రదర్శించారు. తెలుగుభాషను రక్షించుకుందాం, తెలుగు జాతిని పరిరక్షిద్దాం, తెలుగే మన వెలుగు, తెలుగుతోనే భవిత అని నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నాగ సుందరీ దేవి, సుందర మాణిక్యం, రాధా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు కొండబాబుకు ఘన సత్కారం



**రాజవొమ్మంగి, పెన్ పవర్ ఫిబ్రవరి 21:** మండలం లోనిరాజవొమ్మంగి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నమిరియాల కొండబాబును పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఘనంగా సత్కరించారు.క్రియేటివ్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ గుంటూరు వారు చిత్రకారులకు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో జాతీయ స్థాయిలో మెరిట్ అవార్డు పొందడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల లో శుక్రవారం నాడు ప్రధానోపాధ్యాయులు డివి గోపాల కృష్ణ ఆధ్వర్యంలో పీఎంసి చైర్మన్ ఎం శ్రీనివాస్ అధ్యక్షతన అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం గోపాలకృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుడుకొండబాబు జాతీయ స్థాయి చిత్రలేఖనంలో మెరిట్ అవార్డు పొందడం గర్వించదగ్గ విషయమ ని అలానే గతంలో ఈయనకు కోనసీమ, అమలాపురం, వడ్డాది చోడవరంలో అవార్డు లిచ్చి సత్కరించడం జరిగింది అన్నారు. . పిఎంసి చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి చిత్రలేఖన పోటీలలో పాఠశాల విద్యార్థులు అనేక బహుమతులు గెలుపొందడంలో ఉపాధ్యాయుని ప్రతిభ , కృషి , సాధన ప్రశంస నియమన్నారు... అనంతరం కొండ బాబుకు పుష్ప గుచ్చాలు అందజేసి దుషాలువాలతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ ఎం మహబూబ్ ఆలీ, పాపాని వీరభద్రరావు, ఉపాధ్యాయులు ఛప్పా సత్యన్నారాయణ మూర్తి, సి హెచ్ శివకృష్ణ, పోసి బాబు, సత్యంబాబు, రాట వెంకటరమణ, జి వెంకటరమణ, బి నాగేశ్వరరావు, విఘ్నే శ్వరరావు, రాజమ్మ, జయలక్ష్మి, గంగాభవాని, ఏసు కుమారి, నానాజీ, పాల్ బాబు, ఎం ప్రసాద్ రెడ్డి, ఎస్ అప్పారావు, రేష్మ శాంతిప్రియా తదితరులు పాల్గొన్నారు.

## కన్నబాబుకు అభినందనలు తెలిపిన మురళీరాజు



**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** ఇటీవల వైఎస్ఆర్ సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ గా నియమితులైన మాజీ మంత్రి , కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు కురసాల కన్నబాబు ను ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ꣳ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు శ్రీ ముదునూరి మురళీకృష్ణం రాజు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , పోకనాటి వెంకటేశ్వరరావు , జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గళ్ళా శ్రీను భార్య ను పరామర్శించన ముదునూరి



**ప్రతిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** కాకినాడ సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ధర్మవరం గ్రామానికి చెందిన గళ్ళ శ్రీను భార్య ను హాస్పిటల్ కి వెళ్లి పలకరించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం కోసం డాక్టర్లతో మాట్లాడిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ꣳ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు , పోకనాటి వెంకటేశ్వరరావు , జువ్వల దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ కోసం

### 24 న ధర్నా: ఏఐటియుసి



**తాడేపల్లిగూడెం , పెన్ పవర్,ఫిబ్రవరి 21:** భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈనెల 24 న తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యనిర్వహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. సిపాయిపేట సంఘ కార్యాలయంలో గంధం సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారా యణ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా వెల్ఫేర్ బోర్డు లో దరఖాస్తులన్నీ పెండింగులో ఉండిపోవడంతో కార్మికులు నిరాశ చెందుతున్నారని తెలిపారు. బోర్డులో కొత్తగా నమోదు కావడానికి ఆసక్తి చూపడం లేదన్నారు.

కార్యనిర్వహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరణ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారనీ, ప్రభుత్వం ఈ విషయంలో జాప్యం చేయకుండా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్మికుల ఆందోళనను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళడానికి ఫిబ్రవరి 24 న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ఎన్నికల్లో కార్మికవర్గానికి ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు లోని వివిధ సంక్షేమ కార్యకలాపాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు విషయంలో ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుండటంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన యూనియన్ నాయకులు కోడె సాయిబాలాజీ , పాలూరి సుబ్రహ్మణ్యం , కంకిపాటి రాజు, మంచాల ఏసు, తొంటా నాగరాజు, శీలిరాజు, కోట దుర్గాప్రసాద్ తదితరులు మాట్లాడారు.

## రామిశెట్టి కృష్ణ కు మురళీరాజు పరామర్శ



**ప్రతిపాడు, పెన్ పవర్, ఫిబ్రవరి 21 :** శరభవరం గ్రామానికి చెందిన రామిశెట్టి ఐ రాజు కుమారుడు కృష్ణ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి మెడికవర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించి డాక్టర్లను ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్న ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ꣳ% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణం రాజు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు , పోకనాటి వెంకటేశ్వరరావు , జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

